## ఇస్నాపూర్‌లో పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవం

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** దేవాలయాల నిర్మాణంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో నీలం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాధవానంద సరస్వతి హాజరై భక్తులకు ఆశీర్వాదం అందించారు. ఈ సంధర్భంగా నీలం మధు మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడి నుంచి బయట పడటానికి ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. దైవ చింతన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఆలయాల నిర్మాణానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గడ్డం శ్రీశైలం, గడ్డం బాలమణి, మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు మన్నె రాఘవేందర్, ఊళ్ళ శంకర్, పెంటయ్య, యాదగిరి, రవి, రాజు, మణికంఠ, పాండు, వి.నారాయణరెడ్డి, అశోక్, పాండు, సుధాకర్, ఆలయ నిర్వాహకులు,ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** మండల పరిధి మిర్జాపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాధికారిగా మనుదిప్, మండల విద్యాధికారిగా శ్రీకరి, ప్రధానోపాధ్యాయులుగా శివతేజలు వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా వైష్ణవి, శ్రీనిధి, అక్షయ, రాజ్‌కుమార్, రఘునందన్, శ్రీరాం, లోకేష్‌లు వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్ విద్యార్థులకు బహుమతులను అందించారు.

స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని పేరుగాంచిన తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సుకు బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నందవరం మృదుల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మృదుల మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులకు జీవన నైపుణ్యాలు అత్యవసరమని తెలిపారు. దీనికి విద్యార్థులు సరియైన విధంగా పాఠాలలోని సారాంశాలను గ్రహించాలన్నారు. విద్యార్థులు దిన పత్రికలను, కథలను, నవలలను చదవడం ద్వారా వివిధ నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో తెలుగులో సీటు సాధిస్తే విద్యార్థులకు రూ. 5000 పారితోషికం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధిపతి డాక్టర్ వామనమూర్తి, అధ్యాపకులు డాక్టర్ శరత్‌రెడ్డి, డాక్టర్ తిరుమలరెడ్డి, వేణుగోపాలశర్మ, డాక్టర్ అరుంధతి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ జ్ఞానానందం, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా కళాశాల హిందీ విభాగం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ రచయితలు రచించిన ప్రముఖ కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో హిందీ అధ్యాపకురాలు హబీబున్నీస, సుధారాణి, సంధ్యాశ్రీ, దీప్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి భాష అమృతం లాంటిది : డిఇవో

పాపన్నపేట జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో డీఈఓ రాధాకిషన్

**పాపన్నపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తల్లి భాష అమృతం లాంటిదని, తల్లి భాషను మరవవద్దని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాపన్నపేటలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం కార్యక్రమానికి డీఈఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ రాధా కిషన్ మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషకు ప్రాధాన్యాత ఇవ్వాలని సూచించారు. ఆంగ్లంపై మక్కువతో తల్లిదండ్రులు చిన్నారులు ఇంగ్లీషులోనే మాట్లాడాలని, రాయాలని ఆశిస్తూ తెలుగును పక్కన పెడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పాపపన్నపేట కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన పద్య పఠనం, ధారాళంగా చదవడం పోటీలలో ప్రతిభ చాటిన (దారాళంగా చదవడంతో చీకోడ్ విద్యార్థి మోక్షిత, నార్సింగి విద్యార్థి పావని, పద్య పఠనంలో అరికెలకు చెందిన భావన,రాకేష్‌లకు బహుమతులను అంద చేశారు. కార్యక్రమంలో ఏఎంఓ సుదర్శన్‌మూర్తి, మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్, మంగ నర్సింలు, భట్టునాగరాజు, ఉపాధ్యాయులు అంజనాచారి, శ్రావణి, అశ్విని, వినీత, బాబు, శరణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

**విష్ణు ఉన్నత పాఠశాలలో...**

**నర్సాపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటీలోగల విష్ణు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు జామీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాతృభాష దినోత్సవ ఆవశ్యకత గురించి తెలియజేశారు. విద్యార్థులు మాతృభాషపై పాటలు కవితలు ఆలపించగా, మరికొంతమంది విద్యార్థులు మాతృభాషా విశిష్టతపై ఉపన్యాసాలు చేయడం జరిగింది. 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులు పద్యాల పోటీలు నిర్వహించారు. అలాగే 6 వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు తెలుగుభాష గొప్పతనం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విజేతలైన విద్యార్థులకు విష్ణు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జామీ, ఉప ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్‌ల ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమం భాషా ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా కార్పొరేటర్ పుష్ప

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటి సభ్యురాలిగా రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రేటర్ హైద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గత 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి స్టాండింగ్ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం దక్కడం, అందులో తనకు అవకాశం రావడం ఆనందంగా ఉందని కార్పోరేటర్ పుష్పనగేష్ ఆనందం వ్యక్తం చేశారు. స్టాండింగ్ కమిటి సభ్యురాలిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, నగర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి సల్పుతానన్నారు.

## రైతుల ప్రయోజనాల ధృష్ట్యా నీటిని పంపింగ్ చేయండి

### ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్దిపేటనియోజకవర్గంలో నాలుగేళ్ల నుంచి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతంలోని రంగనాయకసాగర్ కాల్వల ద్వారా సాగు నీటిని అందించడం జరుగుతుందని ఈ ఏడు యాసంగి పంట కాలం పూర్తయ్యే వరకు సాగునీటిని అందించాలని కోరుతూ భారీనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం లేఖరాశారు. యాసంగి పంటకు ప్రతి ఏటా సాగునీరు అందించడంతో రైతులు మంచి దిగుబడి సాధించారని గుర్తు చేశారు. ఇటీవల 2.4 టిఎంసిల నీళ్లు పంపింగ్ చేశారని ప్రస్తుతం రంగనాయకసాగర్‌లో 1.85 టిఎంసిల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యాసంగి పంటకు పూర్తిస్థాయిలో నీరు అందాలంటే ఇంకా 2.5 టిఎంసిల నీరు అవసరమన్నారు. మిడ్ మానేరు నుంచి రెండు విడుతలుగా రంగనాయకసాగర్‌లోకి నీళ్లు పంపింగ్ చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించాలని లేఖలో పేర్కొన్నారు. పంటలు ఎండిపోకుండా యాసంగి పంట చేతికి వచ్చే వరకు సాగునీరు అందించాలన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వార్షిక టెక్నోకల్చరల్ ఉత్సవం

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఐఐటీ హైదరాబాద్ వార్షిక టెక్నోకల్చరల్ ఉత్సవం ఏలాన్ అండ్ ఎన్‌విజన్ 2025, శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి ఉత్సవాన్ని ప్రారంభించగా, టిహబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తలుకా గౌరవ అతిథిగా హాజరయ్యారు. అలాగే,డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ప్రొఫెసర్ ప్రసాంత్ కుమార్, స్టూడెంట్స్ ఫ్యాకల్టీ ఇన్ చార్జ్ డాక్టర్ ప్రకర్ గుప్తా కూడా ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఉత్సవ ప్రారంభమ్ సందర్భంగా, సుమనస్, క్రూ వారి శాస్త్రీయ సంగీత కచేరీతో కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అనంతరం నృత్యాంజలి శాస్త్రీయ నృత్య పోటీ ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ వేడుకకు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కామన్ డైట్ మెనూను అమలు చేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**

కామన్‌డైట్ మెనూ తూచా తప్పకుండా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం బిసి వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులతో కామన్‌డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్, ఇంప్లిమెంటేషన్‌లో ఎదురయ్యే సమస్యలపై సమీక్షించి మాట్లాడారు. హాస్టల్ విద్యార్థులు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రూపొందించిన కామన్ డైట్ మెనూ తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నార. మార్కెట్‌లో అన్ని రకాల కాయగూరలు ఆకుకూరలు అందుబాటులో ఉన్నాయని ప్రతి పూటకు సూచించిన ఆహార పదార్థాలను మాత్రమే అందించాలన్నారు.హాస్టళ్లకు వంట పాత్రలను సరఫరా చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని బిసి వెల్ఫేర్ హాస్టళ్లను సందర్శించి ఆయా హాస్టళ్ల లోగల సమస్యలను తెలుసుకొని అవసరమైన రిపేర్ల వివరాలను నమోదు చేసుకొని నివేదిక అందించాలని జిల్లా ఇంచార్జి బిసి వెల్ఫేర్ ఆఫీసర్,డిఆర్‌ఓ నాగరాజమ్మను ఆదేశించారు. సమీక్షాలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

మాల్ ప్రాక్టీస్‌కు తావు లేకుండా జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం సీపీ డాక్టర్ అనురాధతో కలిసి ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. మార్చి 5 నుంచి 25 వరకు ఇంటరనవార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 43 పరీక్షా కేంద్రాల్లో 20595 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఫస్ట్ ఇయర్ 9770, సెకండ్ ఇయర్ 10815 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించడానికి చీఫ్ సూపరిండెంట్స్,ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా సమయంలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చేయాలన్నారు. తాగునీరు తదిరత సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, అబ్దుల్ హామీద్, ఆర్డీఓలు సదానందం, చంద్రకళ, ఇంటర్ అధికారి రవీందర్‌రెడ్డి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ పల్వాన్‌కుమార్,ఆర్టీసి, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలకు సకాలంలో మందులు సరఫరా

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

డ్రగ్ స్టోర్ ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆరోగ్య కేంద్రాలకు సకాలంలో మందులు సరఫరా జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డ్రగ్ స్టోర్, మెదక్ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డ్రగ్ స్టోర్‌ను పరిశీలించి, స్టోర్ ద్వారా ఏ ఏ మందులు సరఫరా అవుతున్నాయి, మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. మెదక్ ఏరియా ఆసుపత్రిలో వ్యాధి నిరోధకటీకాల నిలువ చేసే గదిని పరిశీలించారు. 18 సంవత్సరాల నిండినవారికి కంటిపరీక్ష చేసే విధానాన్ని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫిజియోథెరపీ సెంటర్ సేవలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ కార్యాలయాన్ని పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. డెంటల్ విభాగాన్ని పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలు ప్రణాళిక బద్ధంగా విస్తృతపరచాలని, అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు నిల్వ ఉంచుకోవాలని, జిల్లా డ్రగ్ స్టోర్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందులు సరఫరా జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలలో 100 శాతం ఇమ్యునైజేషన్ సేవాలందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. పీహెచ్‌సీలలో డెలివరీలను మెరుగుపరచాలని, ప్రభుత్వ డెలివరీలను పెంచడం ద్వారా సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్‌ఓ శివదయాల్, డాక్టర్ శివరాం, యునైజేషన్ అధికారిణి మాధురి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ స్టోర్‌లో మందులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

## బివిఆర్ఐటిలో 2వ రోజు ఈ బాహా బగ్గీల పోటీలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారం రెండవ రోజు ఈ బాహాసే ఇండియా 2025 బగ్గీల పోటీలు నిర్వహించారు. ఈ బాహా కేటగిరి కోసం ఈ బాహా సే ఇండియా2025 పోటీలలో బగ్గీలకు సాంకేతిక విషయాలపై పరీక్షలు నిర్వహించారు. ఈజాతీయ స్థాయి పోటీలలో 19 రాష్ట్రాల నుంచి 85 టీమ్ లు దరఖాస్తు చేసుకోగా ఇందులో 77 జట్లు పాల్గొన్నాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి 02, మహారాష్ట్ర 23, తమిళనాడు 17, తెలంగాణ 02, కేరళ 07, ఢిల్లీ 01, ఒరిస్సా 02, మధ్యప్రదేశ్ 05, ఉత్తరప్రదేశ్ 03, గుజరాత్ 04, కర్ణాటక 04, ఉత్తరాఖండ్ 01, త్రిపుర 01, కర్ణాటక 04, చత్తిస్‌గడ్ 01, చండీఘడ్ 01, జార్ఖండ్ 01, జమ్ము కాశ్మీర్ 01, హర్యానా 01, ఈ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. మన దేశంలోనే 19 రాష్ట్రాలకు చెందిన ప్రతిష్టాత్మకంగా చెందిన విద్యాసంస్థలు ఐఐటి ఎన్ఐటి పేరుపొందిన యూనివర్సిటీ నుండి 77 జట్ల విద్యార్థుల చేత సొంతంగా డిజైన్ చేసుకొని వచ్చి వారి బగ్గిలతో ఈ బాహా సే ఇండియా 2025 పోటీలో పాల్గొన్నారు. ఈరోజు బగ్గిలకు సాంకేతిక తనిఖీలు బ్రేక్‌టెస్ట్, వర్షపు తుఫాన్,పరీక్షలు, డిజైన్ ఫైనల్స్, ఆవిష్కరణలు ధ్రువీకరణ, ద్రోణాచార్య తరణం, డైనమిక్ సంఘటనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ ,సెక్రటరీ ఆదిత్య విస్సం, సే ఇండియా ఆర్గనైజర్ కమిటీ చైర్మన్ కేసి హోరా, కన్వీనర్ కోకార్డే కార్ సీమోనా ఆడేలినా పోపోపీసి, కళాశాల డైరెక్టర్ లక్ష్మిప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబె, మేనేజర్ బాపిరాజు, డిజిఎం కాంతారావు, ఏవో సురేష్ ఆయా రాష్ట్రాల విద్యార్థినిలు విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

బగ్గీల వాహనాలను సాంకేతిక లోపాలను సరిచేస్తున్న దృశ్యం

# ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

నిజామాబాద్ కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సంగారెడ్డి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్ల పై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్, అదనపు ఎస్పీ సంజీవ్‌రావుతో తదితరులు జిల్లా సముదాయాల కార్యాలయం పీ.సీ హాల్ నుంచి పాల్గొన్నారు. బ్యాలెట్, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు.వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరి చూసుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు తరలించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, సిపిఓ బాలశౌరి, ఈడిఎస్‌సి కార్పోరేషన్ రామాచారి, ఆర్డీఓలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు

మాట్లాడుతున్న సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్

## పిల్లలకు చట్టాలపైనా అవగాహన ఉండాలి

### సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర ఆదేశాల ప్రకారం శుక్రవారం మహాత్మా జ్యోతి బా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ముత్తంగిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ మాట్లాడుతూ.. పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలని అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలని తెలిపారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండని అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని చెప్పారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినవో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించాలని సూచించారు. జడ్జి విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు. అక్కడ హాస్టల్ వార్డెన్ ని పిల్లలకు అందించే తిండి, వసతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, సిద్దిపేట శ్రీవాణియాదవ్, పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వినాయక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నవనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ముందుండాలి : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** పదవులుఉన్నా లేకున్నా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జీఎంఆర్ ఫంక్షన్‌హాలులో ఎమ్మెల్యే జీఎంఆర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెల్లాపూర్, అమీన్‌పూర్, బొల్లారం మున్సిపాలిటీల మాజీ పాలకవర్గాలను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాల కాలంలో నూతనంగా ఏర్పడిన అమీన్‌పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుని అభివృద్ధికి ప్రత్యేకగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రతి పాలకవర్గ సభ్యుడు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందున్నారని అభినందించారు. అమీన్‌పూర్, బొల్లారం మున్సిపాలిటీల పరిధిలో దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేశామన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే సత్యనారాయణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, తొంట అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు లలిత సోమిరెడ్డి, తుమ్మల పాండురంగారెడ్డి, రోజా బాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గంగుల సుధాకర్ రెడ

## కంకల్‌లో వీరభద్రేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ఉత్సవాలకు ముస్తాబైన శ్రీవీరభద్రేశ్వరస్వామి దేవాలయం

**పూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
పూడూరు మండలపరిధిలోని కంకల్‌గ్రామంలో వెలసిన శ్రీవీరభద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర కార్యక్రమాలు) ఈనెల 23వ తేదినుండి మార్చి 1వ తేదివరకు నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల 23వతేది ఆదివారం ధ్వజారోహణం, 24వ తేది సోమవారం గీతాయజ్ఞము, పారాయణము, 25వతేది మంగళవారం మృత్యుంజయహోమం, రుద్రహోమం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 26వతేది బుధవారం మహాశివరాత్రి, రుద్రాభిషేకం, 27వతేది గురువారం తెల్లవారుజామున అగ్నిగుండము, 28వ తేది శుక్రవారం శ్రీస్వామివారి రథోత్సవము, రాత్రికి వీరభద్రవిజయం(ఆటా) ఉంటుందని వివరించారు. మార్చి 1వతేది శనివారం పార్వతీపరమేశ్వరుల కళ్యాణం, రాత్రికిసేవ, మానసపూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు. ఈ ఉత్సవాలకు వివిధజిల్లాల్లోని ఆయాగ్రామాలకుచెందిన భక్తులు భారీసంఖ్యలో హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తడి,పొడి చెత్తపై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

**కొడంగల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
కొడంగల్ పురపాలక కార్యాలయంలో వ్యాపారస్థులు, సిబ్బందితో కలిసి తడి,పొడిచెత్తను వేర్వేరు చెత్తబుట్టల్లో వేసి కంపోస్టు తయారు చేయడంపై అవగాహనకార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగతశుభ్రత పాటించాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్‌లు, పరిసరాలు, వ్యక్తిగతశుభ్రత పాటించకపోతే ప్రబలే వ్యాధులపై వ్యాపారస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, భరత్‌లతోపాటు వ్యాపారస్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా అమ్మవారి సిడే



అమ్మవారి సిడే కార్యక్రమం నిర్వహణ

**దుద్యాల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మజాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నాలుగురోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారి సిడేలాగే కార్యక్రమం భారీ జనసందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. తెలంగాణరాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలనుండి భక్తులు వేలసంఖ్యలో భారీగా పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలోభాగంగా నేడు రథోత్సవం (తేరులాగే) కార్యక్రమం నిర్వహించనున్నారు. శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, మహ బూబ్‌నగర్ ఎంపి డికె అరుణ, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేం దర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**భక్తిని చాటుకున్న శివసత్తు.. అమ్మవారి విగ్రహంతో ప్రదక్షిణలు..**

అమ్మవారి విగ్రహంతో ప్రదక్షిణలు చేస్తున్న శివసత్తు

**దుద్యాల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
మండలంలోని పోలేపల్లి జాతర ఉత్సవాల్లో అమ్మవారి విగ్రహంతో ప్రదక్షిణలుచేసి తనభక్తిని చాటుకున్నారు శివసత్తు. తెలంగాణలో మినీ మేడారంగా పిలవబడే కొడంగల్ నియోజకవర్గంలోని పోలేపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌కాలనీకి చెందిన శివసత్తు నందారం దస్తప్ప అమ్మవారి విగ్రహంతో ఆలయంచుట్టూ ప్రదక్షిణలుచేసి భక్తిని చాటుకున్నారు. ఉత్సవంలో భాగంగా శుక్రవారం జరిగిన సిడేకార్యక్రమంలో సిడేతొట్టెలముందు శివసత్తు దస్తప్ప అమ్మవారి విగ్రహాన్ని తలపై ఉంచుకొని ప్రదక్షిణ చేస్తూ తన భక్తిని చాటుకున్నాడు.

## ప్రభుత్వ పథకాలను అందించేందుకు పూర్తిస్థాయి సర్వే

**-బిసి కమిషన్ సభ్యురాలి పర్యటన**

**ఘటకేసర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలను అందిస్తారని సర్వేలో మిగిలిపోయిన కుటుంబాలు రెండోవిడతలో సర్వే చేయించుకోవాలని తెలంగాణ బిసి కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి అన్నారు. ఘటకేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం ఆమెపర్యటించి సర్వేనుపరిశీలించారు. పురపాలకసంఘం కార్యాలయంలో ఆమె కమిషనర్ బి.చంద్రశేఖర్‌తోపాటు సర్వేచేసిన సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఘటకేసర్ మున్సిపల్ పరిధిలో ఐదుగురు సూపర్‌వైజర్లతో 60 బ్లాకులలో 60మంది ఎన్యూమరుటర్లు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేను పూర్తిచేశారని తెలిపారు. సర్వేను విజయవంతం చేసినందుకు బిసి కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి వారిని అభినందించారు. సర్వేలో పాల్గొనకుండా మిగి లిపోయిన కుటుంబాలకు ఈనెల 16నుంచి 28వరకు ప్రభుత్వం మరొక అవకాశం ఇస్తుందని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం విద్య, ఉద్యోగం ప్రతి ఒక్క వెనుకబడిన కులాలు, అన్ని వర్గాల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమపథకాలను పూర్తిస్థాయిలో అందించడానికి ఇంటింటికి సర్వేచేశారని ఆమె తెలిపారు.

## సమిష్టిగా పనిచేస్తేనే విజయం సాధిస్తాం : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా,పట్టుదలతో కృషి చేస్తేనే ఏదైనా విజయం సాధించగలమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి ఆల్పోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అసిఫాబాద్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి పలు సూచనలుఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్, నియోజకవర్గం ఇన్‌ఛార్జి శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్రహిల్స్‌లో ఘనంగా నందిశ్వర విగ్రహ ప్రతిష్టాపన

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ మహేంద్రహిల్స్ రవి కాలనీ సాయి శిఖరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీసాయిబాబా దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం నందిశ్వర, విగ్రహ, శ్రీ కాశీ విశ్వేశ్వర ధ్వజ స్థంబ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. వేద పండితుల మంత్రోచ్చరణలతో విగ్రహ ప్రతిష్టాపన పూజలు అంగరంగ వైభవంగా జరగాయి. ఆర్టీసి మాజీ చైర్మన్, ఆలయ ట్రస్టీ పౌండర్ కొత్త సంజీవరెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు ఉదయం నుంచి ప్రారంభమైయ్యాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, ట్రాన్స్‌కో ఛీఫ్ ఇంజనీర్ సంపత్ కుమార్, చంద్రమోహన్, శ్రీనివాస్ రెడ్డి, సదాశివరెడ్డి,శ్రీనివాస్ రావ్, నందినిరెడ్డి, ఆలయ అర్చకులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుభాషను, సాహిత్యాన్ని పరిరక్షించాలి

**టిడిపి సికింద్రాబాద్ పార్ల మెంట్ అధ్యక్షులు సాయిబాబా**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తెలుగుభాషను, సాహిత్యాన్ని పరిరక్షించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు సాహితీ వైభవానికి ప్రతిరూపంగా ట్యాంక్‌బండ్‌పై ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నిర్మించిన తెలుగు వెలుగుల కళామూర్తుల ప్రాంగణాలు నేడు ప్రభుత్వాలు పట్టించుకోకపోవటంతో శిధిలావస్థలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలుగుభాష కోసం ఎంతో కృషి చేసిన ఎన్టీఆర్ పేరుతో నిర్మించబడిన ఎన్టీఆర్ ఘాట్ కూడా పర్యవేక్షణ లేక శిధిలావస్థకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, కళామూర్తుల ప్రాంగణాలకు, ఎన్టీఆర్ ఘాట్‌కు మరమ్మత్తులు చేయించి, పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మాతృభాషా పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలుగు సాహితీవేత్తలైన దాశరథి రంగాచార్య, కళోజీ, డాక్టర్ సి. నారాయణరెడ్డి మొదలైన వారిని స్మరించుకుంటూ వారి పేర్లమీద స్మారక అవార్డులు తెలుగుభాష కోసం పాటుపడుతున్న వారికి ప్రదానం చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్,పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## ఆలయాల పరిరక్షణకు సిసి కెమెరాల ఏర్పాటు

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

ఆలయాల ప్రవిత్రను కాపాడటంతో పాటు వాటి భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని సనత్‌నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వి.రామూరావునగర్ శివాలయం 14వ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకుని స్థానికులు 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కెమెరాలను ఇన్స్పెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగుల సత్యం, ఎన్ నరసింహా, రామకృష్ణయాదవ్, అధ్యక్షులు సుభాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మోండా మార్కెట్‌లో టాయిలెట్స్‌ను నిర్మించాలి : కొంతం దీపిక**

**అడ్డగుట్ట,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని ఆర్.పి. రోడ్డు, నాలా బజార్ పరిసర ప్రాంతాల్లో వ్యాపార వాణిజ్య సముదాయ దుకాణాల దారులకు మోడ్రన్,పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని శుక్రవారం మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో సమావేశమైయ్యారు. ఆయా ప్రాంతాలో ని ఉగ్ర నరసింహ స్వామి మజీద్ మధ్యలో ఉన్నమూత్ర శాలలు శిథిలావస్థకు చేరాయి. వాటి స్థానంలో నూతన టాయిలెట్స్‌ను నిర్మించేందుకు 12 లక్షలు నిధులు మంజూరైన పనులు చేపట్టడం లేదని ఆమె అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఇంజనీర్లు సుబ్రమణ్యం, అంజనేయులు, ధనాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకి ఆరోగ్య .. జీవిత బీమా

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
జర్నలిస్టులకి హెల్త్ ఇన్సూరెన్సు కల్పించడంతో పాటు జీవిత బీమా కల్పించేదానిపై ప్రభుత్వంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తామన్నారు. ఇండ్ల స్థలాల సమస్యను ఏం చేయాలనే దానిపై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రెటేరియేట్‌లో హైదరాబాద్ యూ నియన్ అఫ్ జర్నలిస్ట్స్ 2025 డైరీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ జర్నలిస్టుల సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధా నంగా, జర్నలిస్టుల హెల్త్ కార్డులు పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టుల కుటుంబాలకి ప్రతి ఏడాది రూ.10 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం లో జర్నలిస్టుల హెల్త్ స్కీం కలిపి అన్ని ప్రయివేట్ , కార్పొరేట్ హాస్పిటల్స్ లో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం రైతు బీమా అమలు చేస్తున్నట్లు..అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా కింద జీవిత బీమా అమలు చేయాలని కోరారు. ఏదేని కారణంతో జర్నలిస్టు చనిపోతే వారి కుటుంబాలకు పరిహారం కింద రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలు అందేలా ప్రభుత్వం జర్నలిస్టు బీమా పథకం తీసుకురావాలని కోరారు. సానుకూ లంగా స్పందించిన డిప్యూటీ సీఎం జర్నలిస్టుల ఆరోగ్య బీమా , జీవిత బీమా, హెల్త్ కార్డులపై తగిన నిర్ణయం తీసుకుం టామని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో ట్రీట్మెంట్ తీసుకుని ఇంటి దగ్గర రెండు మూడు నెలలు రెస్ట్ లో ఉండే జర్నలిస్టులకూ కుటుంబ పోషణ కోసం ఆర్థిక సహకారం అందించే విషయమై పరిశీలన చేస్తామన్నారు. ఇండ్ల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున, ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ఆలోచన చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో హెచ్‌యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, ట్రెజరర్ బట్టిపాటి రాజ శేఖర్, నాయకులు రామకృష్ణ, చిట్యాల మధుకర్, క్రాంతి, ప్రశాంత్, కొడవటి నవీన్, సీనియర్ జర్నలిస్టులు యాదగిరి, శేఖర్ పాల్గొన్నారు.

## ముస్తాబైన భ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయం

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్2 కాలనీలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంభ మల్లికార్జునస్వామి ప్రాంగణంలో శ్రీమల్లన్నస్వామి జాతర, 17వ కళ్యాణమహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈనెల 22శనివారంనుంచి 24 సోమవారం వరకు ఈవేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మానుక మహేష్‌యాదవ్ తెలిపారు. ఈనెల 22 శనివారం ఉదయం గంగా తెప్పోత్సవం, 23 ఆదివారం ఉదయం స్వామివారికళ్యాణం, భక్తులకు పెద్దఎత్తున అన్నదానం, మధ్యాహ్నం పెద్దపట్నం, మధ్యాహ్నం అగ్నిగుండాలు, గొలుసుతెంపుట, సాయంత్రం మలన్నస్వామి బోనాలు, సోమవారం ఉదయం నాగవల్లితో ఉత్సవాలతో ముగుస్తాయని పేర్కొన్నారు.

## ప్రాపర్టీ ట్యాక్స్ కోసం పిటిసి

**బేగంపేట ఫిభ్రవరి 21,ప్రభాతవార్త**

ఆస్తి పన్ను ప్రాపర్టీ ట్యాక్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం పీటీపీ కార్యక్రమాన్ని ఈ నెల 22 నుంచి మార్చి 29వరకు ప్రతి శనివారం ఉదయం గం 10ల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బేగంపేట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు బేగంపేట సర్కి ల్ డిప్యూటీ కమీషనర్ వి.సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్ర మంలో పన్ను సమస్యలు పున:సమీక్ష అభ్యర్థనలు ఆస్తి పన్ను సవరణలు కోర్టు కేసులు టాక్స్‌కు సంబంధించిన ఏ సమస్య అయినా ఆఫీసుకు వచ్చి తెలియజేయాలని అన్నారు. ప్రాపర్టీ టాక్స్ పరిష్కార కార్యక్రమం ఈ నెల 22 నుంచి మార్చి నెల ఒకటి ,8,15,22,29తేదీల్లో ఉదయం గం 10ల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సర్కిల్ కార్యా లయంలో తీసుకోనున్నట్లు ఆయన వివరించారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డీసీ సమ్మయ్య కోరారు.

## గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ స్టాడింగ్ కమిటీ సభ్యుడినిగా జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

దశాబ్దకాలం తర్వాత గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ స్టాడిం గ్ కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికవడం సంతోషంగా ఉందని మాదాపూర్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ స్టాడింగ్ కమిటీ సభ్యులుగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడు తూ. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామని, తన దృష్టికి వచ్చిన ప్రతి మౌళిక వసతుల సమస్యల పర ష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గ పరిధిలోని కాలనీ,బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామన్నారు.తనపై నమ్మకంతో గ్రేటర్ హైదరా బాద్ స్టాడింగ్ కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, దుద్దిల శ్రీధర్‌బాబు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీలకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రేటర్ హైదరా బాద్ స్టాడింగ్ కమిటీ సభ్యునిగా తనవంతు సేవలను అంది స్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ఘంటసాల బాలు పాటలు తెలుగు భాషకు వన్నె తెచ్చాయి

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** విఖ్యాత గాయకులు ఘంటసాల ఏస్. పి.బాల సుబ్రహ్మణ్యం పాటలు తెలుగు భాష కు వన్నె తెచ్చాయని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అన్నారు. వారి పాటలో మాధుర్యం మాత్రమే కాక తెలుగు భాష ఉచ్చారణ భాష లోని అందం శ్రోతలకు అందించిందని అయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ సందర్భంలో వీరి పాటలు ఎంపిక చేసుకోవ టం సముచితంగా ఉందన్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ (ఇండియా) నిర్వహణలో ప్రముఖ గాయకుడు దాసరి శ్రీహరి సారథ్యంలో పాటకు పట్టాభిషేకం పేరిట ఘంటసాల బాల సుబ్రహ్మణ్యం సినీ గీతాలను వై.ఎస్ రామ కృష్ణ, ఇందున యన, నంది అవార్డుగ్రహీత సురేఖామూర్తి తదితరులు మధురంగా పాటలను ఆలపించారు. శ్రీహరి సహా గాయ కులతో కలసి ఆలపించిన 'వాడిన పూలే వికసించేనే' పాటను సుమధుర స్వరంతో పాడారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంశీ రామరాజు పాల్గొని గా యకులను సత్కరించి మాట్లాడారు. నేటి వారికి ఘంటసాల పాటలు వినిపిస్తే తెలుగు భాష పై మక్కువ పెరుగుతుంద న్నారు. ఉత్తమ కార్యక్రమాలు చేసే వారికి వంశీ సంస్థల సహకారం అందిస్తామని తెలిపారు.

## అప్పుల బాధతో వ్యక్తి అదృశ్యం

**ముషీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** అప్పుల బాధ పడలేక ఒక వ్యక్తి ఇంటినుండి వెళ్లిపోయిన ఘటన దోమల గూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దోమలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడలోని గగన్‌మహల్ వద్ద నివసించే జితేందర్ దస్వాని (53) భార్య ఐదు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిం ది. జితేందర్ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ కొడుకుతో కలసి ఉంటున్నాడు. భార్య చికిత్స నిమిత్తం అప్పులు కావ టంతో అవి తీర్చలేక జితేందర్ ఇబ్బందులు పడుతూ ఉన్నా డు. ఈ క్రమంలో ఈనెల 19వ తేదీ సాయంత్రం ఇంటి నుండి చెప్పకుండా జితేందర్ ఎక్కడకో వెళ్లి పోయాడు. బయటకు వెళ్లిన జితేందర్ తిరిగి రాకపోవటంతో ఆయన ఆచూకీ కోసం బంధువులు ప్రయత్నించారు. జితేందర్ ఆచూకీ దొరకకపోవటంతో శుక్రవారం దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జితేందర్ కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: సికింద్రాబాద్ పికెట్‌లోని కేంద్రియ విద్యాలయంలో చదువుతున్న 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో స్కూల్ ప్రిన్సిపాల్ రూపిందర్ సింగ్,హెడ్ మాస్టర్ పి.ఎస్.నాగలక్ష్మి, పి.జి.టీ. టీచర్ మధుసూదన్, 5వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## వివాహేతర సంబంధం పెట్టుకున్న జాయింట్ కమిషనర్

**రెండ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య, బంధువులు**

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః** జీహెచ్ఎంసీలో అడ్మిన్ జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న జానకీ రామ్ రాసలీలల వ్యవహారం బయటపడింది. వేరే మహిలతో ఒక ఇంట్లో కలిసి ఉండగా అతని భార్య కల్యాణి, బందువులు కలిసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సంఘటన వారా సిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బౌద్ధనగర్‌లో శుక్రవారం జరిగింది. జానకీరామ్ గతకొన్ని రోజులుగా ఇంటికి రాకపోవడంతో ఎక్కడికి వెళుతున్నాడోనని భార్య, బందువులు నిఘా పెట్టారు. బౌద్ధనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నట్లుగా తెలుసుకొని శుక్రవారం ఇద్దరిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టున్నారు. జానకీరామ్‌ను, అతనితో 20 సంవత్సరాల తక్కువ వయసు ఉన్న యువతిని కల్యాణి, బందువులు కలిసి చితకబాదారు. జానకీరామ్ ఎక్కడి విధులు నిర్వహించినా అక్కడా ఇలాంటి పనులే చేస్తుంటాడని, అమ్మాయిలతో ఆక్రమ సంబంధాలు కొనసాగిస్తాడని బంధువులు తెలిపారు. చుట్టుపక్కల ఇరుగు పొరుగువారు పోలీసులకు సమాచారం అందించడంతో వారా సిగూడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాల ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

**గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ 5వ మహాసభలు**

**సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ 5వ మహాసభలు ఈ నెల 23వ తేదీన బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూని యన్ సలహాదారులు చామకూర రాజు, కె.వి.గౌడ్, శ్యాంసుం దర్‌గౌడ్, అధ్యక్షుడు నకిరేకంటి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో 40,500 మంది కుకింగ్ గ్యాస్ డెలివరి వర్కర్స్ ఉన్నారని, ఈ కార్మికులను గ్యాస్ ఏజెన్సీలు శ్రమదోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. కార్మికులకు కొన్ని ఏజెన్సీలు కనీస వేతనాలు చెల్లించకుండా అన్యాయం చేస్తు న్నాయని, కార్మిక శాఖ, సివిల్‌సప్లై శాఖ అధికారులు కార్మికు లను పట్టించుకోవడం వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభు త్వాలు పట్టించుకుని కార్మికులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు చంద్రయ్య, యూసఫ్, అజయ్‌రెడ్డి పాల్గొన్నారు

**ఆర్టిజన్స్ కార్మికులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలి**

**సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్స్‌లను ప్రభు త్వం వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలోని వివిధ విభాగాల్లో 20 వేల మందికిపైగా ఆర్టిజన్స్ పనిచేస్తున్నారని, వారు జేఎల్ఎంలుగా, సబ్ ఇంజనీర్లుగా, జూనియర్ అసిస్టెంట్‌లుగా, ఆఫీస్ సారిగ్రనేటర్స్‌గా దశాబ్దాలు తరబడి పనిచేస్తూ వస్తున్నారని జెఎసి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జెఎసి ఛైర్మన్ ఈశ్వర్‌రావు, ఎం.ఎ.వజీర్, వి.నరేందర్, సి.హెచ్.ఎల్లయ్య మాట్లాడుతూ డిమాండ్ల సాధన కోసం గురువారం ఆర్టిజన్స్ చేపట్టిన 'చలో విద్యుత్ సౌధ' కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకుని పోలీసుల తో అణిచివేసిందని, ఆనేక మందిని నిర్బందించి అరెస్టు చే యించిందని ఆరోపించారు. చలో విద్యుత్ సౌధ కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవడం లేదని అధిక

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి

## గౌడ సమాజ అభివృద్ధికి కృషి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):** గౌడ సమాజ అభివృద్ధికి మోకు దెబ్బ గౌడ జన హక్కుల పోరాట సమితి చేస్తున్న కృషి అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని తూంకుంట నర్సారెడ్డి నివాసంలో మోకు దెబ్బ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేఖాగౌడ్ ఆధ్వర్యంలో నర్సారెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేఖాగౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గౌడ సమాజ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నాయకులు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, విరూపాక శ్రీనివాస్‌రెడ్డి, మోహన్, సమీర్, చిట్కుల శివారెడ్డి, మల్లారెడ్డి, శంకర్‌గుప్త, స్వామి, అరుణ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, గణేష్, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాణి విద్యాలయ వార్షికోత్సవం

నృత్యాలు చేస్తున్న చిన్నారులు

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):** పట్టణంలోని వాణి విద్యాలయం వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కృష్ణ, ఆర్య సమాజ్ నల్ల సత్యదేవ్ పండిత్, ప్రముఖ మెజీషియన్ టీవి ఆర్టిస్ట్ కొత్తపల్లి అర్జున్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాణి విద్యాలయం డైరెక్టర్ మధుబాబు ఉత్తమవిద్యను అందిస్తూ సేవా దృక్పథంతో పాఠశాలను కొనసాగిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారని అభినందించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు దేవగనిక శ్రీనివాస్ మాట్లాడుతూ వాణి విద్యాలయం 1986లో స్థాపించగా ఇందులో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, ఈ పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తును ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సంగని మధుబాబు, ప్రిన్సిపాల్ సరళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 23 నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

లబిదారులతో మాట్లాడుతున్న పిడి దామోదర్‌రావు

**కొండపాక, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఈ నెల 23 నుండి ప్రారంభిస్తున్నట్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ దామోదర్‌రావు తెలిపారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలంలోని మెదినిపూర్,కొండపాక మండలంలోని దమ్మక్కపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ మెదినిపూర్, దమ్మక్కపల్లి గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంత స్థలంలో ఇండ్లు నిర్మించాలి, ఇండ్ల నిర్మాణం ఎలా ఉండాలి, ఎంత కాలంలో ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి, ప్రభుత్వం ఇచ్చే నిధుల వివరాలను తెలిపారు. మెదినిపూర్ గ్రామంలో 60 మంది, దమ్మక 2పల్లిలో దాదాపు 24 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారని, లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకోవాలని సూచించారు. ఇళ్ళు నిర్మించుకునే లబ్ధిదారులకు మూడు విడతల్లో రూ॥ 5 లక్షలు ప్రభుత్వం చేల్లిస్తుందన్నారు. అనంతరం కుకునూరుపల్లి రైతువేదిక పక్కన నిర్మించే మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట కుకునూరుపల్లి , కొండపాక ఎంపిడిఒలు రాంప్రసాద్, వేంకటేశ్వర్లు, కార్యదర్శులు రవళిక, యాదగిరి, పాల్గొన్నారు.

## ఐదేళ్ల ఇంటి పన్ను కట్టించిన కమిషనర్

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో 5 సంవత్సరాలుగా ఇంట ినెంబర్ లేకుండా, పన్ను కట్టకుండా నడుపుతున్న జగదేవ్‌పూర్ రోడ్డులోని హెచ్‌పి పెట్రోల్ బంక్, రిలయన్స్ మార్ట్, ప్రజ్ఞాపూర్ రోడ్డులోఉన్న హెచ్‌పిబంక్ యజమానులతో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పన్నులను కట్టించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఇంటి పన్నులు, వాణిజ్య సముదాయాల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి కోతల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వరి పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు, పంటకోసే హార్వెస్టర్ యజమానులకు శుక్రవారం అవగాహన కల్పించినట్లు రామాయంపేట ఇంచార్జి సహాయవ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్లో రామాయంపేట మండల వ్యాప్తంగా సుమారు 12 వేల ఎకరాల్లో వరి పంట సాగయ్యే అవకాశం ఉందని దాదాపుగా 42 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గౌరవ జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్‌ల ఆదేశాల మేరకు వరి పండించే రైతులు, అదేవిధంగా వరి పంటకోసే హార్వెస్టర్‌ల యజమానులతో రామాయంపేట, అక్కన్నపేట, కాట్రియాల, రాయిలాపూర్ రైతువేదికల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వరి పంట కోసే సమయంలో కనీసం నాణ్యతప్రమాణాలు పాటించినట్లయితే రైతులకు ప్రభుత్వ మద్దతు ధర పొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వరి పంట గింజలు పూర్తిస్థాయిలో ఎండిన తర్వా మాత్రమే కోతలు మొదలుపెట్టాలని, అదేవిధంగా నిర్దిష్టమైన వేగంలో మాత్రమే హార్వెస్టర్ ద్వారా పంటకోత చేపట్టాలని హార్వెస్టర్ యజమానులకు సూచించడం జరిగిందన్నారు. పంట కోసిన తర్వాత కనీస నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వరి గింజలను శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావలసిందిగా రైతులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల తాసిల్దార్ రజనీకుమారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గౌస్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీనివాస్, సాయికృష్ణ, సందీప్, ప్రవీణ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

# జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 21ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాలుగు రోజులపాటు జరిగే ఝరాసంఘం కేతకి సంగమేశ్వర స్వామి జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లుచేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. జాతరకు సంబంధించి ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతరలో చేస్తున్న ఏర్పాట్లను అధికారులు కలెక్టర్ వివరించారు. జాతరకు సుమారు రెండు లక్షల పైచిలుకు భక్తులు తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర నుండి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీకి అనుగుణంగా జాతర ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జాతర సందర్భంగా ఆర్టీసీ అధికారులు ఆయారూట్లలో ప్రత్యేక బస్సు సర్వీస్ లో నడపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జాతరకు ప్రజలు వచ్చే మార్గాలలో రోడ్ల మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు సైతం ఏర్పాటు చేయాలని, రన్నింగ్ వాటర్ సౌకర్యం ఏర్పాటుచేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.జాతరలో 24 గంటల పాటు విద్యుత్ సౌకర్యం కల్పించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ట్రాన్స్‌కో సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజరాణి, డిపిఓ సాయిబాబా, మిషన్ భగీరథ్ రఘువీర్, ఈ ఈ పి ఆర్, జగదీష్, జహీరాబాద్ ఆర్‌డిఓ రాంరెడ్డి, శివరుద్రప్ప, ఆయా మండల ఎంపిడిఓలు, ఎంపీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు



డిప్యూటీ సిఎంకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్ర డిప్యూటి సిఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటి సిఎంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరిస్తుందన్నారు. రానున్న బడ్జెట్‌లో విద్య రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో నాణ్యమైన సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిబిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సం

స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మండల పరిధిలోని విఠలాపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్య బోధన చేశారు. డిఈవోగా మర్కంటి శ్రీవర్షిని, హెచ్ఎంగా మన్నె తేజశ్రీ, ఉపాధ్యాయులుగా హసిని,నవనీత, నాగవర్ధన్, మైథిలీ, దృషిత, తేజశ్వని, మనస్విత, రాంచరణ్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్ఎం శశికుమార్, ఉపాధ్యాయులు ప్రశాంత్, రత్నమాల, రాంమోహన్‌లు పాల్గొన్నారు. ఉత్తమ విద్య బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## విద్యార్థులకు పోషకాహారం అందించాలి :ఎంఇవో

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** విద్యార్థులకు పోషకాహారంతో కూడిన సమతుల్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి పుష్పవేణి అన్నారు. శుక్రవారం గజగట్లపల్లిలోని ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించడంలో ఎలాంటి లోపం లేకుండా చూడాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యతగల సరుకులను మాత్రమే వినియోగించాలన్నారు. అనంతరం పాఠశాలలో ఎమైనా సమస్యలున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు గాలయ్య ఉన్నారు.

## పారదర్శకంగా తనిఖీలు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి సంబంధించిన పనులపై సామాజిక తనిఖీలు నేటి నుండి పారదర్శకంగా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దామోదర్ తెలిపారు. శుక్రవారం నాడు చిన్నశంకరంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధి హామి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉపాధి హామి పథకం ద్వారా గ్రామాలలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలను శనివారం నుండి చేపట్టనున్నట్లు తెలిపారు. తనిఖీలు నిర్వహించే సమయంలో సిబ్బంది, అధికారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవోలు రాజ్‌కుమార్, వెంకటసాయిగౌడ్, ఆడిట ఎస్ఆర్పి రవి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో దామోదర్

## భవిష్యత్‌లో హుస్నాబాద్‌కి సిసిఐ కేంద్రాలు ఇవ్వరు

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాలలో ఈ మధ్య జరిగిన కొనుగోలు అవినీతిపై ప్రభాతవార్త ప్రచురించిన మార్కెట్ కమిటీలో ఫోర్జరీ సంతకాల గోల అనే కథనంపై రైతు ఐక్యత సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ శుక్రవారం హుస్నాబాద్ పోలీసు స్టేషన్‌లో అవినీతికి పాల్పడిన రైతులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. హుస్నాబాద్, మిర్జాపూర్,ఉమ్మాపూర్ క్లస్టర్ పరిధిలోని 18 మంది రైతులు వ్యవసాయ అధికారులు, నాయకులతో కలిసి అవినీతికి పాల్పడ్డారని ఇలాంటి చర్యల వలన భవిష్యత్‌లో హుస్నాబాద్‌కు సీసీఐ కేంద్రాలు ఇవ్వరని దీంతో రైతులు పక్కా జిల్లాలకు వెళ్లి పత్తి అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇలాంటి సమస్యల పునరావృతం కాకుండా ఉండాలంటే అవినీతికి పాల్పడిన వారిపై విచారణ జరిపి కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ సర్కారు

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్ధిపేట అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్ (అత్తు) తెలిపారు.జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వారు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈనెల 22న జిల్లా కేంద్రంలోని శక్తిగార్డెన్‌లో సాయంత్రం 5 గంటలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌గౌడ్, దామోదర రాజనరసింహ, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు హాజరవుతారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళానికి పార్టీ శ్రేణులు, పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు మహేందర్‌రావు, లక్ష్మీ, వహీద్‌ఖాన్, కలీం, రాషాద్, రాజు, గయాజుద్దీన్, సంతోష, రజిని, సన, జనార్ధన్ పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

### శిశు సంక్షేమశాఖ అధికారి హైమవతి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి హైమవతి సూచించారు. శుక్రవారం మండల పరిధి చందంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో బేటి బచావో-బేటి పడావో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ప్రస్తుత తరుణంలో ముఖ్యంగా మొబైల్, డ్రగ్స్, ప్రేమ అనే అంశాలకు ఆకర్షితులు కావద్దని, అదే వారి బంగారు భవిష్యత్తుకు ఆటంకం అవుతుందని అన్నారు. పోషక పదార్థాలున్న ఆహారాన్ని తినాలని, విద్యార్థులు మానసికంగా ధృడంగా ఉండాలని అన్నారు. తల్లితండ్రులు ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలని, బాల్య వివాహాలు నేరమని అన్నారు. బాల్యవివాహాలు చేపడితే 1098 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సాధికారిక జిల్లా కో-ఆర్డినేటర్ సంతోషి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, నాగమణి, కవిత, రమేష్‌లు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం స్థిర ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, శోభా కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, యాదగిరి, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి : విజయనిర్మల

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** పంటల కోతల సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల సూచించారు. శుక్రవారం మడూర్ గ్రామంలోని రైతువేదిక భవనంలో నిర్వహించిన రైతుల అవగాహన సదస్సులో మాట్లాడుతూ వరిపంటల కోతల సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, వరి కొతను కోసే సమయంలో ఆర్పిఎం 19-20 ఉంచేలా చూసుకోవాలని, ధాన్యం తూర్పారపెట్టిన తరువాత తేమశాతం 17లోపు ఉండాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు : సిఐ

**చేర్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని చేర్యాల సిఐ శ్రీను తెలిపారు. శుక్రవారం పట్టణంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 22 మంది మందిని అదుపులోకి తీసుకుని సిఐ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే మీ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు రాంగ్‌రూట్లో ప్రయాణించొద్దని హెచ్చరించారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. పట్టుబడినవారిని విడతలవారిగా కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు. సమావేశంలో ట్రైనీ ఎస్సై మానసరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నిరేష్

**చేర్యాల, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నిరేష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొత్తదొమ్మాట గ్రామంలోని ప్రజలతో మాట్లాడారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కలిసి మెలసి ఉండాలని ఎన్నికలను అడ్డుపెట్టుకుని గొడవలు సృష్టించొద్దన్నారు. గ్రామ పరిసరాల్లో ఎవరైన గుర్తుతెలియని వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,తాత్కాలిక సంతోషం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి : ఎఎస్ఐ

సైబర్ నేరాలపై విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై

**ధూళిమిట్ట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మద్దూరు ఏఎస్సై విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల,గుడ్ టచ్ బాడ్ టచ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు,ఈవిటీజింగ్ నూతన చట్టాల,రక్షణకు ఉన్న చట్టాల గురించి ఏఎస్సై విజయ్‌కుమార్, హుస్నాబాద్ షీటీమ్ బృందంతో కలిసి అవగాహన కల్పించారు.విద్యార్థి దశ చాలా కీలకమని చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదివి తల్లి దండ్రుల లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు.ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. అవసరం ఉంటేతప్పా సోషల్ మీడియాను ఉపయోగించొద్దని, అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్ద న్నారు. తాత్కాలిక ఆనందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలి పారు. పాఠశాలలో కూడా ఏదైనా సమస్య ఉంటే వెంటనే క్లాస్ టీచర్, ప్రధానోపాధ్యాయులుకుగాని పోలీసులకుగాని తెలపాలన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, ఉపాధ్యాయులు, కానిస్టేబుల్లు సదయ్య, హెడ్‌కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ ఉన్నారు.

## నర్సారెడ్డిని సన్మానించిన పోస్టల్ ఉద్యోగులు

**గజ్వేల్, ఫిబ్రవరి 21(ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని పోస్టాఫీస్ కార్యాలయం ఐఓసి భవనంలో మొదటి అంతస్తులో ఉండడంతో పోస్టాఫీఫ్ ఖాతాదారులు, వృద్ధులైన పెన్షన్‌దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించినందుకు పోస్ట్ ఆఫీస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం తూంకుంట నర్సారెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సాజిద్‌బేగ్, ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ వాహిద్, మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సమీర్, జహంగీర్, నేత నాగరాజు, సుకేందర్‌రెడ్డి, పంజాల రాజుగౌండ్, గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్‌గౌడ్, చెప్యాల శేఖర్, సొక్కం సురేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు నర్సారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## ఈత చెట్లు కాల్చివేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**గజ్వేల్ టౌన్,

ఎమ్మెల్యేకు ఆహ్వాహన పత్రికను అందచేస్తున్న దృశ్యం

## ఆలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన శ్రీభక్త మార్కండేయ మహాదేవాలయం ప్రారంభోత్సవ వేడుకలకు హాజరుకావాలని పద్మశాలి సంఘం బాధ్యులు వైదిక పురోహితులు గురురాజుశర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిలకు శుక్రవారం ఆహ్వానపత్రికలను అందచేశారు. మార్చి 3వ తేదీ నుంచి 6వ తేదీవరకు ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తుట్లు ఆలయ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఎమ్మెల్యేకు వినతి చేశారు.

## బీమా చట్టసవరణ బిల్లును వ్యతిరేకించాలి

**-ఎల్ఐసి బిహెచ్ఈఎల్ ఎఐఐఈఎ అధ్యక్షురాలు**

నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** బీమా చట్టసవరణ బిల్లు 2024ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎల్ఐసి బీహెచ్ ఈఎల్ శాఖ ఏఐఐఈఎ అధ్యక్షురాలు తిరుమలదేవి, ప్రధాన కార్యదర్శి గీత స్వామినాథన్, ఉమెన్ సబ్ కమిటీ సభ్యురాలు సుబ్రమనియన్ డిమాండ్ చేశారు. బీహెచ్ఈఎల్ ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఉద్యోగులు గంట పాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుడూ ఎల్ఐసిలో సీఐ త్రీ, సిఐ ఫోర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏఐఐఈఎకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. బీమా ప్రీమియంపై జీఎస్టీ రద్దు చేయాలన్నారు. భీమా రంగంలో విదేశీ పెట్టుబడి పరిమితి 74 శాతం నుంచి 100 శాతం పెంచడం, భీమా కంపెనీలకు కంపోసిట్ లైసెన్స్‌ల జారీ, భీమా నిధుల మళ్లింపు, కమీషన్ చెల్లింపులో ఆస్పష్టత, పాలసీదారుల డేటాకు రక్షణ లేకపోవడం, మూలధనంలో లోటు వంటి అనైతిక ప్రమాదాలను వ్యతిరేకిస్తూ సమ్మెను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వరంగ బీమా పరిశ్రమ రక్షణకు జరిగే ఈ పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములుకావాలని, ఉద్యమానికి మద్దతు అందించాలని వినతి చేశారు.

## నేటి నుంచి పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు

దేవాలయ పరిసరాలను పరిశుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో కొలువున్న పోచమ్మతల్లి దేవాలయంలో(గోల్డెన్ టెంపుల్) ఈ నెల 22వ తేదీ నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభం కానునందున శుక్రవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సొంత నిధులను వెచ్చించి జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ఉత్సవాలను పురస్కరించుకుని విద్యుత్ దీపాలంకరణ పూర్తిచేయిస్తామన్నారు. జాతర ఉత్సవాలకు చేరుకునే భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లుచేస్తామన్నారు. ఇదిలాఉండగా కాలనీలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో జాతర ఏర్పాట్లు పూర్తిచేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. కార్య క్రమంలో సీఎం మల్లేష్, సంజీవ, కృష్ణ, శ్రీను, నిఖిల్ హన్మంతు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓకు పంచాయతీ కార్యదర్శుల సన్మానం



నూతన ఎంపిడిఓను సన్మానిస్తున్న పంచాయితీ కార్యదర్శులు

**చౌటకూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండలంలో ఎంపిడిఓగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన శంకర్‌ను మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యలు చేపట్టిన శంకర్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకంగా చర్యలు తీసుకోవాలని, వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి కోసం అవస్థలు పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ ప్రీతం, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి కోసం సూర్యా తండాలో ఆందోళన

**సిర్గాపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుర్యాతండాలో తాగునీటి కోసం శుక్రవారం తండావాసులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వంకర్, భీమ్‌రావు మాట్లాడుతూ వేసవి కాలం ఆరంభానికి ముందే తండాలో నీటిఎద్దడి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు తండాకు సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం నిల్వ చేసుకున్న నీటినే తాగాల్సి వస్తోందని చెప్పారు. గ్రామంలో తాగునీటి సమస్యతోపాటు రోడ్డు దుస్థితి అధ్వానంగా ఉందని దుయ్యబట్టారు అధికారులు, పాలకులు స్పందించి తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థినికి సైకిల్‌ను బహూకరించిన ఉపధ్యాయుడు

రేగోడ్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన రేగోడ్ గ్రామానికి చెందిన ఇజారి నరేష్ ఇటీవల ఎస్జీటీ ఉపాధ్యాయులుగా నియమితులై మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారు. వెంకటాపురం గ్రామానికి చెందిన ఎం. శ్రావణి అనే 8వ తరగతి విద్యార్థిని ప్రతిరోజు 3 కిలో మీటర్ల దూరంలో గల రేగోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పాఠశాలకు తాను పని చేస్తున్న పాఠశాల ముందు నుండి ప్రతి రోజు నడుచుకుంటూ రావడం చూసి ఆ అమ్మాయి చదవడానికి పడుతున్న కష్టాన్ని చూడలేక తన సొంత డబ్బులతో ఆ అమ్మాయికి సైకిల్‌ను మండల విద్యాధికారి గురునాథ చేతుల మీదుగా శుక్రవారం అందించడం జరిగింది. విధుల్లో చేరిన వెంటనే సేవాభావం కనబరిచిన ఉపాధ్యాయుడు నరేష్‌కు మండల విద్యాధికారి, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

# హామీలు మరిచి ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్

**మాజీ ఎంపి బిబి పాటిల్**

**చౌటకూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** హామీలను అమలు చేయడం మరిచి ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని మాజీ ఎంపి బిబి పాటిల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాడ్డానిపల్లి చౌరస్తాలో బిబి పాటిల్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా చేసిన 6 గ్యారంటీలను అధికారంలోకి రాగానే అమలు చేయడం మరిచిపోయిన కాంగ్రెస్‌క గుణపాఠం తప్పదన్నారు. చేసిన హామీలనే అమలు చేసే దిక్కు లేకుండా పోయిందని ఇక కొత్త పథకాలను ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ఉద్యోగులకు ఆపత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న కాంగ్రెస్‌కు ఆ ఊసే ఎత్తడం లేదని ఎద్దేవ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జరిగిన శాసన సభ ఎన్నికల్లో సైతం 7 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు యత్నించిన కాంగ్రెస్‌కు ఓటు రూపంలో ప్రజలు తగు రీతిలో బుద్ధి చెప్పారని, ఆ ఫలితాలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పునరావృతం కానున్నాయన్నారు. ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంత రావు కులకర్ణి, నాయకులు ఏ.వెంకటనరసింహా రెడ్డి, మురళీధర్‌యాదవ్, పల్వట్ల జగదీశ్వర్, నవీన్ కుమార్, ప్రవీణ్‌కుమార్, సార రాజ్‌కుమార్, పుట్టి మోహన్, చందాపురం ముకుందం ఉన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపి బిబి పాటిల్



మాజీ మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి రుణపడి ఉంటాం

**మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్**

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న మంచినీటి సమస్యకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శాశ్వత పరిష్కారం అందించారని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పాండు రంగారెడ్డి, తాజా మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్‌లు తెలిపారు. శుక్రవారం జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ తాజా మాజీ పాలకవర్గాన్ని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాజా మాజీ చైర్మన్ పాండు రంగారెడ్డి, తాజా మాజీ వైస్ చైర్మన్ నర్సింహా గౌడ్‌లు మాట్లాడుతూ ఐదేళ్లపాటు తమకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో అమీన్‌పూర్ మున్సిపాలిటీని అని రంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా మంచినీటి సమస్యకు ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం అందించడం జరిగిందని, దీనికి గాను జీవితాంతం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**వెల్దుర్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేట రైతు వేదికలలో శుక్రవారం పౌరసరఫరాల శాఖ ద్వారా వరి విత్తనాల నాణ్యత ప్రమాణాల గురించి ఏడీఏ పుణ్యవతి, ఏవో రామ శివరావు, తహశీల్దార్ జ్ఞాన జ్యోతిలు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కోత కోసేటప్పుడు హార్వెస్టర్ ఆర్‌పీఎం 1800-2100 మధ్యలో ఉండాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని కల్లాల దగ్గరే పోసుకొని ఆరబెట్టుకోవాలని, వడ్లు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన తర్వాత తేమ శాతం 17 కంటే తక్కువ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రజిత, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

**వరి పంటల పరిశీలన..**

మాసాయిపేట శివారులోని వరి పంట పొలాలను ఏడీఏ పుణ్యవతి, ఏవో రామ శివరావు, తహశీల్దార్ జ్ఞాన జ్యోతిలు పరిశీలించడం జరిగింది. వరి పంటలో కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉన్నందున కాట్రాప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు/ఎకరాకు లేదా క్లోరంట్రా నీలిప్రోల్ 60 ఎంఎల్/ఎకరాకు చొప్పున స్ప్రే చేసుకోవడం వల్ల ఈ పురుగు ఉధృతిని తగ్గించవచ్చని, అదేవిధంగా అగ్గి తెగులు గమనించినట్లయితే ట్రై సైక్లోజేల్ + మాంకోజెబ్ 500 గ్రాములు/ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు.

## నకిలీ ఎరువులు అమ్మితే చర్యలు తప్పవు : ఎడిఏ

**వెల్దుర్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని, నకిలీ ఎరువులు అమ్మితే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఏడీఏ పుణ్యవతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పీఏసీఎస్ ఫర్టిలైజర్ గోదాంలో కౌడిపల్లి ఏడిఏ పుణ్యవతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్‌లోని స్టాక్‌ను పరిశీలించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని, ఎవరు కూడా ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా ఫర్టిలైజర్ దుకాణాదారులు నకిలీ విత్తనాలు అమ్మితే వారి పైన కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరు

**జహీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాత శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డిలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి, సిద్ధం ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి డాక్టర్లు శ్రీధర్, కిరణ్మయిల వినతి మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్‌కు మాత శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రికి 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరుకు వినతి చేయగా మంత్రి మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. మాత శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రికి 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరు కావడం పట్ల ఆసుపత్రి వైద్యులు మంత్రి దామోదర్‌కు, అందుకు సహకరించిన గిరిధర్‌రెడ్డి, డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరంలో 300 మందిక వైద్య సేవలు

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న సాహితి ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఆసుపత్రి ఆధ్వర్యంలోఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి చేరుకున్న 5 వందలకు పైగా మందికి న్యూరాలజిస్ట్ డాక్టర్ పవన్‌కుమార్, ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ అబ్దుల్‌రావుఫ్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీనివాస్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము మాట్లాడుతూ ప్రతి శుక్రవారం న్యూరోకు సంబంధితుచత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**-కొండాపూర్ గ్రామ సభలో తీర్మానం**

**రేగోడ్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. రైతులు పండించిన పంటలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అలాగే పంటలను నమోదు చేసుకోవాలని సూచించారు. కొండాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేస్తే కొండాపూర్, జెగిర్యల, ఆర్.ఇటిక్యాల గ్రామాల రైతులకు అందుబాటులో ఉంటుందని రైతులు తెలపడంతో వ్యవసాయ అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తీర్మాణం చేశారు. మండల వ్యవసాయ అధికారి జావేద్‌ను పోన్ ద్వారా సంప్రదించగా డీసీవో కరుణాకర్ వచ్చారని వారికి వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ దశరథ్, అశోక్, మాజీ సర్పంచ్ పాండరి, రైతులు బస్వరాజు. మచ్చేందర్ రావు, లింగప్ప, నర్సింహులు, నర్సప్ప, సుభాష్, ఆంజనేయులు, వీరప్ప, సాయిలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ఉపాధ్యాయులైన విద్యార్థులు

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో డీఈవోగా ఆంజనేయులు, ఎంఈవోగా శివకుమార్, ప్రధానోపాధ్యాయులుగా నరసింహగౌడ్, ఉపాధ్యాయులుగా సుస్మిత, వైష్ణవి, తుకారం, పరుశురాం, చిరంజీవి, మురళీకృష్ణ, రాజు, లోకేష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుష్మ, ఉపాధ్యాయులు ఆనంద్, స్రవంతి, సచిన్ కుమార్‌లు పర్యవేక్షించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన గజం చంద్రం 108 అంబులెన్స్ వాహనంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మరణించాడు. తోటి ఉద్యోగి మరణించడంతో వారి కుటుంబానికి అండగా ఉండే లక్ష్యంతో తెలంగాణ 108 ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు చంద్రం కుటుంబ సభ్యులకు రూ.20,200 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి శ్రీనివాస్ గౌడ్, జాకప్, ఫ్రాన్సిస్ స్వామి, ఫైలట్ రమేష్, దుర్గాప్రసాద్, సర్సింహ, ఆసిఫ్ పాల్గొన్నారు.

## ఎల్లలింగ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అవుదాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఎల్లలింగ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేను మచ్చ ధర్నా మహారాజ్ ఆశీర్వచనాలు చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అవుదాపూర్‌లో ఎల్లలింగ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

# డంపింగ్ యార్డు నిలిపివేసే వరకు ఉద్యమించాలి : ఎమ్మెల్యే

**నర్సాపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

డంపింగ్ యార్డు నిర్మాణాన్ని నిలిపివేసే వరకు ఉద్యమించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శుక్రవారం ప్యారానగర్‌లో నిర్మిస్తున్న డంప్ యార్డు నిలిపివేయాలని నర్సాపూర్‌లో జేఏసి ఆధ్వర్యంలో తలపెట్టిన రిలే నిరసన దీక్ష 5 రోజుకు చేరుకున్నాయి. అఖిల పక్ష నాయకుల సమ్మెకు మద్దతుగా ఎమ్మెల్యే సునీతారెడ్డి దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డంపింగ్ యార్డుతో నర్సాపూర్ నియోజకవర్గానికి శాపంగా మారుతుందని పచ్చని అడవిలో చిచ్చు పెట్టినట్లు అవుతుందని అన్నారు. ప్రతి ఆదివారం హైదరాబాద్ నగరం నుండి ఎంతో మంది స్వచ్ఛమైన గాలికోసం ప్రతీ ఒక్కరు సెదతీరడానికి వస్తుంటారు, అలాగే రాయరావు చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు, ఆరోగ్య పరంగా చాలా నష్ట పోవాల్సివుంటుందని, అలాగే చుట్టు పక్కల గ్రామాల చెరువులోని చాపలు మరణించడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం రాజకీయ పార్టీలకతీతంగా అన్ని పార్టీలు ఏకమై డంపింగ్ యార్డు ను నిలిపివేసే వరకు పోరాడాలన్నారు, ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు దుర్గప్పగారి సత్యంగౌడ్, గోడ రాజేందర్, బిక్షపతి, సద్దాం, విశ్రాంత ఉద్యోగులు సిరుమని గంగారాం, కృష్ణ స్వామి, యాకూబ్, సత్యనారాయణ, దన్‌సింగ్, గోపి, ప్రభు, భూషణం, మనయ్య, యేసురత్నం, నాయకులు నర్సింగ్ రావు, గంగపుత్రులు దుర్గేష్, దుద్యాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు




మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

భద్రాచలం నుండి వచ్చిన గోటి తలంబ్రాలతో నర్సారెడ్డి తదితరులు

## గజ్వేల్‌కు చేరుకున్న భద్రాచలం గోటి తలంబ్రాలు

**గజ్వేల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):** భద్రాచల సీతారాముల వారి కళ్యాణానికి గోటిలో ఒలిసిన తలంబ్రాలు వాడతారు. శుక్రవారం భద్రాచలం నుంచి 250 కిలోల వడ్లు గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు అందగా వాటికి రామాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. గజ్వేల్ ప్రాంతానికి ముచ్చటగా మూడోసారి గోటి తలంబ్రాలు తీసుకురావడం, రామకోటి సంస్థకు అవకాశం ఇవ్వడం రామరాజు భక్తికి నిదర్శనమన్నారు. గత 26 సంవత్సరాల కృషిని భద్రాచల దేవస్థానం గుర్తించి రామకోటి రామరాజును సన్మానించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఎన్‌సి.రాజమౌళి, ఆకుల నరేష్‌బాబు, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, కృష్ణాలయం ప్రతినిధులు యెలగందుల రామచంద్రం, ఉప్పల వెంకటేశం, దూబకుంట మెట్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, గుంటుకు శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చక్రియాల్‌లో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**చౌటకూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని చక్రియాల్ గ్రామంలోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గ్రామానికి చెందిన యువనాయకులు చిన్నరోళ్లపాటి రాజశేఖర్ ఆధ్వర్యంలో పంపిణిచేశారు. ఈసందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడం ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు సహకారం అందచేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తోల్ల సత్తయ్య, నీరుడి కిష్టయ్య, చిట్కుల నాగేష్, మైసగొని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అల్లబకాస్‌ను స్మరించుకున్న శివస్వాములు

**మనూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** కఠోర దీక్షతో పూజా కార్యక్రమాలు, దిన చర్యను నిర్వహించే శివస్వాములకు బిక్ష (అన్నదానం)ను ఏర్పాటుచేసే అల్లబకాస్ పటేల్ సేవలను శివస్వాములు స్మరించుకున్నారు. మండల పరిధిలోని బాదలగౌవ్ గ్రామానికి చెందిన సయ్యద్ అల్లబకాష్ పటేల్ గత కొన్ని సంవత్సరాలుగా శివస్వాములకు క్రమ తప్పకుండా బిక్షను ఏర్పాటు చేస్తూ వస్తున్న అల్లబకాష్ పటేల్ గత కొన్ని రోజులి క్రితం కానరానిలోకాలకు చేరిపోయారు. శివస్వాములు మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని దీక్షలు తీసుకుని ఉన్నారు. ప్రతి సంవత్సరం అల్లాబకాస్ ఒక రోజు తమకు బిక్షను పెట్టించేవారని శుక్రవారం గ్రామంలో బిక్షను స్వీకరిస్తున్న శివస్వాములు అల్లాబకాస్ పటేల్ సేవానిరతిని గుర్తు చేసుకుంటూ శివస్వాములకు బిక్షను ఏర్పాటు చేసినట్లు మాజీ సర్పంచ్ వినోద్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వెంకట్‌రాంరెడ్డి, డాక్టర్ అమృత, అంజిగొండ, శివ స్వాములు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి చైర్మన్ ఆర్థిక సహకారం

**సిర్గాపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుట్టపు మచ్చేందర్ శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో సిర్గాపూర్ మండల మాజీ జడ్పీటిసి సభ్యులు రాఘవరెడ్డి మాజీ ఎంపిటిసి సభ్యులు అమరే నాయక్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాజుగౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు రాజుగౌడ్, ప్రవీన్‌గౌడ్, క్రిష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతు పలకండి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేషారెడ్డి**

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు పలకాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి పట్టభద్రులకు వినతి చేశారు. మండల